**WANTED**

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లాబ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**



facbook.vaaradhinews.com

# వారధి

తెలుగు దిన పత్రిక

www.vaaradhinews.com

సంపుటి:2
సంచిక:12
ఆదివారం,
15.09.2024


# ఎమ్మెల్యేలా..? బజారు రౌడీలా..?

- రోడ్డున పడి తన్నుకోవడం ఏమిటి
- ఆ సంఘటన ఎంతో బాధ కలిగించింది
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం
- ప్రతిపక్షం అంటే మాకు గౌరవం ఉంది
- బీఆర్ఎస్‌ను చూసి ప్రజలు నవ్వుతున్నారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు



**వారధి న్యూస్, కరీంనగర్:**

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదంపై డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని ఆయన అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మెల్యేల దాడి వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం సహించబోదని, ఏం చేయాలో అది చేస్తుందన్నారు.

**బీఆర్ఎస్‌ను చూసి నవ్వుకుంటున్నారు..**

రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని, కాంగ్రెస్ పాలన అసమర్థుని శవయాత్రలా ఉందన్న కేటీఆర్ కామెంట్లపై మంత్రి

2 లో

# పాలమూరుకు పంగ నామాలు



- ప్రాజెక్టును పట్టించుకోని సీఎం రేవంత్
- కేసీఆర్‌కు పేరొస్తుందనే పెండింగ్
- ఆక్రమణల పేరుతో పేదలు, వికలాంగుల ఇళ్లు కూల్చివేత
- చిత్తశుద్ధి ఉంటే 75 మందికి ఇళ్లు కట్టించాలి
- బ్లాక్ లిస్ట్‌లో పెట్టాల్సిన మేఘాకు పనులెలా ఇస్తారు..?
- సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఆగ్రహం

**"సీఎం రేవంత్ రెడ్డి తన సొంత జిల్లా పాలమూరుకు అన్యాయం చేస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. శనివారం నాడు ఆయన పాలమూరు జిల్లా జడ్చర్లలో పర్యటించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించారు. ఆయన భార్య శ్వేతా లక్ష్మారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం నేరెళ్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 95 శాతం పనులు పూర్తయిన ఎత్తిపోతల ప్రాజెక్టును సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పక్కన పడేశారని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్‌కి పేరొస్తుందనే ఉద్దేశంతోనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారన్నారు.**

**వారధి న్యూస్, మహబూబ్‌నగర్:**

త్వరలో పాలమూరు జిల్లాలో ఉన్న ప్రాజెక్టులన్నిటినీ, మేడిగడ్డ పర్యటన తరహాలో తమ నాయకులతో కలిసి సందర్శిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్‌నగర్‌లో ఆక్రమణల పేరుతో పేద ప్రజలు, వికలాంగులు అని కూడా చూడకుండా సుమారు 75 ఇండ్లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేశారని మండిపడ్డారు. పాలమూరు బిడ్డగా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కూల్చేసిన 75 మంది నిరాశ్రయులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

**నష్టం చేసిన మేఘాకే కాంట్రాక్టులు..**

సుంకిశాల ప్రాజెక్టు వద్ద ప్రమాదం జరిగి సుమారు రూ. 80 కోట్ల ప్రజాధనం నష్టం జరిగిందని, అలాంటి ప్రాజెక్ట్ కట్టిన మేఘా ఇంజినీరింగ్ సంస్థ వారికి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎలా అప్పజెప్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బ్లాక్ లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు పనులు ఎలా ఇస్తారని, ఇందులో ఉన్న మర్మమేమిటో చెప్పాలని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంస్థకు, మేఘా ఇంజినీరింగ్ సంస్థలకు ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ (సుమారు రూ.4250 కోట్ల) ప్రాజెక్టును ఎలా అప్పజెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకప్పుడు మేఘా ఇంజినీరింగ్ సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ, ఆంధ్రా కంపెనీ, జుటా కంపెనీ అని చెప్పిన రేవంత్ రెడ్డి నేడు వారికి ఎలా ఇస్తారన్నారు.

నిజంగా నీవు పాలమూరు బిడ్డవైతే దీనికి సమాధానం చెప్పు. హైదరాబాద్ నగరానికి తాగు నీరందించే సుంకిశాల ప్రాజెక్టు వద్ద ప్రమాదం జరిగింది. ఆ ప్రాజెక్టు పనులు చేపట్టిన మేఘా ఇంజినీరింగ్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ప్రతిపక్షంగా డిమాండ్ చేశాం. విచారణ చేయించండి.. ఒక్క వర్క్ కూడా ఇవ్వొద్దు అని చెప్పాం. అధికారుల మీద చర్యలు తీసుకుని వారిని బలి పశువులను చేయకండి అని కూడా చెప్పాం. ఇప్పటి వరకు మేఘా ఇంజినీరింగ్ మీద చర్య తీసుకోలేదు. ఇక నెల రోజుల కింద ఒక మాట చెప్పాను. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మేఘాకు కట్టబెడుతారని.. ఈ రోజు పొద్దున అదే వార్తలు వచ్చాయి.. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్టు.. రూ.4350 కోట్ల ప్రాజెక్టును రూ. 80 కోట్ల నష్టం చేసినా మేఘా ఇంజినీరింగ్‌కు కట్టబెట్టారు. రూ. 4350 కోట్ల కాంట్రాక్ట్‌లో సగం మేఘా ఇంజినీరింగ్‌కు, మరో సగం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పజెప్పారు. మరి గతంలో ఆంధ్రా కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇస్తున్నారని మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు చెంపలు వేసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.



# జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం ఫినిష్

- చివరి శ్వాస తీసుకుంటోంది
- ప్రజల భవిష్యత్తును మార్చేది ఈ ఎన్నికలే
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

**వారధి న్యూస్, శ్రీనగర్:**

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్ లాంటి అందమైన ప్రాంతాన్ని వారసత్వ రాజకీయాలు దెబ్బతీశాయని విమర్శించారు. అందుకే పరివారవాదుల రాజకీయాలను ఎదుర్కోవడానికి తమ ప్రభుత్వం కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆ రోజులు ముగిశాయని చెప్పుకొచ్చారు. జమ్ముకశ్మీర్‌లోని దోడా జిల్లాలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రధాని మోదీ శనివారం ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్ముకశ్మీర్ విదేశీ శక్తుల లక్ష్యంగా మారిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఆ తర్వాత పరివారవాదులు ఈ ప్రాంతాన్ని వంచన చేయడం ప్రారంభించారని

2 లో

# రేవంత్ జోలికొస్తే.. నాలుక కోస్తా

## మా పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టొద్దు

- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇంత చిల్లర చేయరు
- హరీష్ రావు నీకు బుర్ర పని చేయడం లేదా?
- ఆంధ్ర ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకున్నది మీరే
- కేటీఆర్, హరీష్ రావులపై జగ్గారెడ్డి ఫైర్



**వారధి, స్టేట్ బ్యూరో:**

మా సీఎం రేవంత్ రెడ్డిని పనికిరానివాడు అంటే.. కేటీఆర్ కానీ, వాళ్ళ అయ్య (కేసీఆర్) కానీ ఎవరన్నా సరే నాలుకలు కోస్తామని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు

2 లో



# భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న ఖైరతాబాద్..

- ఆకతాయిలపై షీ టీమ్ పంజా

**వారధి, స్టేట్ బ్యూరో:** మహానగరంలో వినాయకచవితి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ క్రమంలో దేశంలోనే అతిపెద్ద వినాయకుడు అయిన ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు ప్రతి రోజూ వేల సంఖ్యలో భక్తులు క్యూ కడుతున్నారు. హైదరాబాద్‌లోని అన్ని రూట్లు ప్రస్తుతం ఖైరతాబాద్ వైపు అడుగులు వేస్తున్నాయి. అయితే వేల సంఖ్యలో భక్తులు వస్తుండటంతో ఖైరతాబాద్ మహాగణపతి దగ్గర

2 లో

# హైడ్రాకు స్పెషల్ పవర్స్



- అక్టోబర్‌లో ఆర్డినెన్స్ జారీ
- విశేష అధికారాలు కల్పించనున్న ప్రభుత్వం
- టాస్క్‌ఫోర్స్, గ్రేహౌండ్స్ తరహాలో పనిచేస్తాం
- హైడ్రా కమిషన్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు



వారధి, స్టేట్ బ్యూరో:

హైడ్రా.. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ పేరు వింటేనే కబ్జాకోరుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రా విరుచుకు పడుతోంది. అక్రమ నిర్మాణాలను జేసీబీలతో కూల్చివేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రాకు చట్టబద్ధత లేదని.. దానిని రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలైంది. అయితే హైడ్రాపై స్టే ఇవ్వలేమని హైకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ వచ్చే నెలలో ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురానుందని వెల్లడించారు. హైడ్రాపై చాలామంది అనుమానాలు లేవనెత్తున్నారని, కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారని గుర్తుచేశారు. హైడ్రాకు చట్టబద్ధత లేదంటూ వస్తున్న విమర్శలను కొట్టిపారేశారు. హైడ్రా జులై 19న జీవో 99 ద్వారా ఏర్పాటైందన్నారు. గతంలో ప్లానింగ్ కమిషన్, ఏసీబీ లాంటి సంస్థలు సైతం జీవో ద్వారానే ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. హైడ్రాకు చట్టబద్ధత విషయంలో త్వరలోనే సమాధానం దొరుకుతుందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదంతో హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతున్నట్లు వెల్లడించారు. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారంగా ఉంటుంది. గ్రేహౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని చేస్తుందని చెప్పారు.

**ఎన్‌వోసీ బాధ్యత హైడ్రాదే..**

ఇదిలా ఉంటే.. హైడ్రాకు మరో కీలక బాధ్యత కూడా అప్పగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్టు

2 లో

# మాజీ సీఎస్‌కు సీఐడీ నోటీసులు

- వాణిజ్య పన్నుల శాఖలో భారీ కుంభకోణం
- కేసులో ఏ5గా ఉన్న సోమేశ్ కుమార్

2 లో

# దేశంలోనే తొలి వందే మెట్రో

- సెప్టెంబర్ 16న ప్రారంభం..
- గుజరాత్‌లోని భుజ్ - అహ్మదాబాద్ మార్గంలో పయనం
- ప్రత్యేకతలు తెలిస్తే వావ్ అనాల్సిందే..

2 లో

# జ్యూస్‌లో యూరిన్ కలిపి విక్రయం?

యూపీలోని ఘజియాబాద్‌లో ఘటన

2 లో

వారధి
తెలుగు దిన పత్రిక
www.vaaradhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్




# జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం ఫినిష్

**మొదటిపేజీ తరువాయి**

విమర్శించారు. గతంలో జమ్ముకశ్మీర్‌లో పరివారవాదులు తమ పిల్లలను ప్రాజెక్ట్ చేసి కొత్త నాయకత్వాన్ని ఎదగనివ్వలేదని ఆరోపించారు. అందుకే కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే యువ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

**భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు**

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు జమ్ముకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. మీరు విశ్వసించిన రాజకీయ పార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టి పెట్టాయి. జమ్ముకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి. జమ్ముకశ్మీర్ ప్రస్తుతం రాళ్లదాడులు లేవు. గతంలో ఉగ్రమూకలు విసిరిన రాళ్లు కొత్త జమ్ముకశ్మీర్‌ను సృష్టించడానికి ఉపయోగించామని నరేంద్ర మోదీ వెల్లడించారు.

# హైడ్రాకు స్పెషల్ పవర్స్

**మొదటిపేజీ తరువాయి**



తెలుస్తోంది. నగరంలో హైడ్రా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇస్తేనే.. నిర్మాణాలు చేపట్టేలా.. ఆ సంస్థకు అధికారాలు కట్టబెట్టనున్నట్టు సమాచారం. అయితే.. అందుకు సంబంధించిన విధివిధానాలను తర్వలోనే విడుదల చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. దీంతో.. నగరవ్యాప్తంగా ఎక్కడ నిర్మాణాలు చేపట్టాలన్న.. మిగతా శాఖలతో పాటు హైడ్రా పర్మిషన్ కూడా ఉండాల్సిందే అన్నమాట. కాదు కాదు.. అన్ని పర్మిషన్ల కంటే ముందు.. హైడ్రా ఎన్‌వోసీ ఇస్తేనే మిగతా శాఖలు అనుమతులు ఇచ్చే అవకాశం ఉంటుందన్నమాట.

**హైకోర్టులో విచారణ వాయిదా..**

మరోవైపు.. హైడ్రాను రద్దు చేయాలంటూ హైకోర్టులో లక్ష్మి అనే మహిళ పిటిషన్ దాఖలు చేసింది. జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం.. దాని పరిధిలో ఉన్న విచక్షణాధికారాలను ఇతర అథారిటీలకు ఇవ్వకూడదని ప్రస్తావించిన పిటిషనర్.. హైడ్రాకు ఎలా ఇస్తారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. జీవో 99 ప్రకారం హైడ్రా కమిషనర్‌గా ఆల్ ఇండియా సర్వీసుకు సంబంధించిన అధికారిని లేదా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని నియమించాలని.. కానీ ప్రస్తుతం ఉన్న కమిషనర్‌కు అలాంటి అర్హతలు లేవని ధర్మాసనానికి తెలిపారు. దీంతో... పిటిషనర్ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని రేవంత్ రెడ్డి సర్కారును ఆదేశించింది. కాగా.. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.




# భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న ఖైరతాబాద్..

**తరువాయి భాగం**

కొంత మంది ఆకతాయిల హల్‌చల్ చేశారు. కొంత మంది అల్లరి చేస్తూ..వికృత చేష్టలు చేశారు. ఈ క్రమంలో మఫ్టీలో ఉన్న షీ టీమ్స్.. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై పంజా విసిరారు. మొత్తం వారం రోజుల్లో 285 మందిని అరెస్ట్ చేసినట్లు షీ టీమ్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఇదిలా ఉంటే వినాయకుడి నిమజ్జనం సమయం దగ్గర పడటంతో పెరిగిన రద్దీ భారీగా పెరిగింది. అలాగే రేపు ఆదివారం సెలవు కావడం, సోమవారం భక్తులకు ప్రవేశం లేకపోవడంతో రేపు రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. శనివారం దాదాపు 2 లక్షల మంది దర్శించుకున్నట్లు వార్తలు. సోమవారం దర్శనాలు నిలిపివేసి టస్కర్‌పైకి గణేశుడి విగ్రహాన్ని ఎక్కించే పనులు జరగనున్నాయి.



# పూజా కార్యక్రమంలో కౌన్సిలర్ కంచరవి

- 6వ వార్డు, తిరుమల కాలనీ, మాలగుట్ట, మెట్టుపల్లి తాండా గ్రామంలో గణనాథులకు దర్శనం

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** కౌన్సిలర్ కంచరవి శనివారం 6వ వార్డు పరిధిలోని తిరుమల కాలనీ, మాలగుట్ట, మెట్టుపల్లి తాండా గ్రామాలలో గణనాథులకు దర్శనం ఇచ్చి, నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, నిర్వాహకులను అభినందించిన కౌన్సిలర్, వివిధ మండపాలలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, యువత, మరియు తండాలోని మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, కౌన్సిలర్ కంచరవిని అభినందించారు.

# జ్యూస్‌లో యూరిన్ కలిపి విక్రయం?

- కుర్రాడిని చితకబాదిన కస్టమర్లు
- యూపీలోని ఘజియాబాద్‌లో ఘటన

**వారధి న్యూస్, న్యూఢిల్లీ**




ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఓ వ్యక్తి పండ్ల రసాల్లో మానవ మూత్రాన్ని కలిపి విక్రయిస్తున్నాడన్న ఆరోపణ ఒక్కసారిగా స్థానికంగా కలకలం రేపింది. దీంతో కస్టమర్లు జ్యూస్ షాపు యజమానిని చితకబాదారు. సమాచారం అందుకున్న పోలీసులు జ్యూస్ షాపు యజమాని, అతడి దగ్గర పనిచేస్తున్న 15 ఏళ్ల బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘజియాబాద్‌లోని బోర్డర్ ప్రాంతంలో ఖుషీ జ్యూస్ పాయింట్‌ను ఆమిర్ ఖాన్ అనే వ్యక్తి నడుపుతున్నాడు. అతడు జ్యూస్‌ల్లో మానవ మూత్రం (యూరిన్) కలిపి కస్టమర్లకు అందిస్తున్నాడని ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రజలను ఆమిర్ ఖాన్‌ను తీవ్రంగా కొట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రజల నుంచి ఆమిర్ ఖాన్‌ను రక్షించి అదుపులోకి తీసుకున్నారు. అతడితో పాటు జ్యూస్ పాయింట్‌లో పనిచేసే మైనర్‌ను స్టేషన్‌కు తరలించారు.

**మూత్రంతో నిండిన సీసా దొరికింది**

కాగా ఈ ఘటనపై ఘజియాబాద్ ఏసీపీ భాస్కర్ వర్మ స్పందించారు. ఆమిర్ ఖాన్ అనే వ్యక్తి తన జ్యూస్ పాయింట్‌లో పండ్ల రసాల్లో మానవ మూత్రం కలిపి అమ్ముతున్నారని ఫిర్యాదు అందిందని తెలిపారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించగా, మూత్రంతో నిండిన పెద్ద సీసా లభించిందని వెల్లడించారు. దానిని టెస్టులకు పంపామని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టామని వివరించారు. మూత్రంతో నిండిన సీసా గురించి యజమానిని ప్రశ్నించినా, అతడి నుంచి ఎటువంటి సంతృప్తికరమైన సమాధానం రాలేదని అన్నారు. తప్పు జరిగినట్లు తేలితే జ్యూస్ షాపు యజమాని ఆమిర్ ఖాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ భాస్కర్ వర్మ తెలిపారు.

**సోషల్ మీడియాలో వీడియో వైరల్**

కాగా, జ్యూసుల్లో మానవ మూత్రం కలిపి విక్రయించడంపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. అందుకే జ్యూస్ షాపు యజమానిని చితకబాదారు. ఈ దాడి వీడియోను గుర్తు తెలియని వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయ్యింది. ఈ ఘటన వెనుక ఏదైనా కుట్ర కోణం ఉందా? దుకాణదారుడి వ్యక్తిగత చర్యా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# దేశంలోనే తొలి వందే మెట్రో

- సెప్టెంబర్ 16న ప్రారంభం..
- గుజరాత్‌లోని భుజ్ - అహ్మదాబాద్ మార్గంలో పయనం
- ప్రత్యేకతలు తెలిస్తే వావ్ అనాల్సిందే..

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**

వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను చూశాం. వందే భారత్ స్లీపర్ రైళ్ల గురించి వింటున్నాం. ఇప్పుడు వందే మెట్రో ట్రైన్ అని భారతీయ రైల్వే మరో నూతన రైళ్లను తీసుకొస్తోంది. సెప్టెంబర్ 16వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోనే తొలి వందే మెట్రో రైలు ప్రారంభించనున్నారు. వందే మెట్రో లేదా వందే భారత్ మెట్రో అని పిలిచే ఈ రైలు ప్రత్యేకత ఏమిటనే దానిపై ఇప్పుడు అందరి ఆసక్తి నెలకొంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు వందే భారత్ మెట్రో రైలుకు తేడా ఏమిటనే విషయాన్ని జనం తెగ వెతుకుతున్నారు. అయితే వందే భారత్ రైళ్లు పూర్తిగా రిజర్వ్‌డ్. అయితే ఈ వందే మెట్రో రైలు అన్ రిజర్వ్‌డ్ ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని తక్కువ దూరం ఉన్న ప్రాంతాల మధ్య భారతీయ రైల్వే తీసుకువస్తోంది.

ఇక వందే మెట్రో గరిష్టంగా గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది.. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల తరహాలోనే ఇది కూడా త్వరగా వేగాన్ని అందుకుంటుంది. ఫలితంగా ప్రయాణ సమయం తగ్గుతుంది. వందే మెట్రోలో 16 కోచ్‌లు ఉండనున్నాయి. 1150 మంది ప్రయాణికులు ఒకేసారి కూర్చుని ప్రయాణించేలా వందే మెట్రో సీట్ల సామర్థ్యం ఉంది. సుమారుగా 2 వేల మంది ప్రయాణికులు నిలబడి ప్రయాణించవచ్చు. ఇక మెట్రో రైళ్ల తరహాలోనే వందే మెట్రో రైలు తలుపులు కూడా ఆటోమేటిక్‌గా పనిచేస్తాయి. ప్రతి వందే మెట్రోలోనూ నాలుగు ఆటోమేటిక్ డోర్లు ఉంటాయని రైల్వే అధికారులు చెప్తున్నారు. ఇక ప్రయాణికులు తమ లగేజీని ఉంచుకోవడానికి అల్యూమినియంతో తయారు చేసిన ర్యాక్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. మొబైల్ ఫోన్లు ఛార్జింగ్ పెట్టుకోవడానికి ఛార్జింగ్ సాకెట్లు కూడా ఏర్పాటు చేశారు.

వందే మెట్రో పూర్తిగా ఎయిర్ కండీషన్డ్ రైలు. రైలుకు అటూ, ఇటూ ఉన్న డ్రైవర్ క్యాబిన్లలోనూ ఏసీని ఏర్పాటు చేశారు. ఏసీతో పాటుగా ఎల్‌ఈడీ లైట్లు, విశాలమైన కిటికీలు ఏర్పాటు చేశారు. ఇక వందే మెట్రోలో సీసీటీవీ కెమెరాలు, ప్రజలకు సమాచారం అందించేందుకు వీలుగా పబ్లిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఎల్‌సీడీ డిస్‌ప్లేలు, మార్గాన్ని తెలియజేసేలా రూట్ మ్యాప్‌లు ఇండికేటర్లు ఉంటాయి. వందే మెట్రోలలో బయో వ్యాక్యూమ్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. ఇక ప్రయాణికుల భద్రత కోసం, ప్రమాదాల నివారణ కోసం కవచ్ వ్యవస్థను సైతం వందే మెట్రో రైలులో ఏర్పాటు చేశారు. గుజరాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించే వందే మెట్రో భుజ్ అహ్మదాబాద్ మధ్య నడవనుంది. ఈ వందే మెట్రో రైలును చెన్నైలోని ఐసీఎఫ్‌లో తయారు చేశారు.



# ఎమ్మెల్యేలా..? బజారు రౌడీలా..?

**తరువాయి భాగం**

భట్టి విక్రమార్క స్పందించారు. అన్ని పోగొట్టుకున్న వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని దుయ్యబట్టారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా సైతం లేకుండా బీఆర్ఎస్ గతంలో తాను చేపట్టిన సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారని మంత్రి భట్టి విక్రమార్క గుర్తుచేశారు. వాళ్ల మాదిరిగా తాము ప్రవర్తించడం లేదని, అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నామన్నారు. ప్రతిపక్ష నేతలంటే తమకు గౌరవం ఉందని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

**బీజేపీ డ్రామాలాడుతోంది..**

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీకి చెందిన నేతనో చెప్పాలని విలేకర్లు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. అసెంబ్లీలో అధికార పార్టీ నేతలు ఎవరో, ప్రతిపక్ష పార్టీ నేతలు ఎవరో స్పీకర్ వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటం తమ బాధ్యత... బీజేపీ ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని మంత్రి భట్టి విక్రమార్క దుయ్యబట్టారు.

# రేవంత్ జోలికొస్తే.. నాలుక కోస్తా

**మొదటిపేజీ తరువాయి**



తూర్పు జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మా పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టొద్దని కేటీఆర్, హరీశ్‌రావుకు వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇంత చిల్లర చేయరని అన్నారు. బీఆర్ఎస్ అనవసర రచ్చ చేస్తుందన్నారు. హైదరాబాద్ ప్రజల మూడు ఖరాబ్ చేశారన్నారు. వినాయకుడి పూజలు చూడకుండా చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. ఖైరతబాద్ వినాయకుడిని చూపించేవి టీవీలు.. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లొల్లి పెట్టి ఖైరతాబాద్ వినాయకుణ్ణి ప్రజలు చూడకుండా చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. వినాయకుడి సేవలో పోలీసులు ఉన్నారన్నారు. హరీష్ రావు నీకు బుర్ర పని చేయడం లేదా? అని మండిపడ్డారు. ఆంధ్ర ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకున్నది మీరే.. చేపల పులుసు తిన్నది మీరే.. ఆంధ్రోళ్లకి టికెట్ ఇచ్చింది మీరే.. పవర్ పోయే సరికి నిద్రపట్టడం లేదు వాళ్లకు.. కల్లు తాగిన కోతి లెక్క ఉంది బీఆర్ఎస్ ఎమ్మెల్యల పద్ధతి అంటూ మండిపడ్డారు. 2014 నుండి 2018 వరకు ఎంపీలు నలుగురు.. 25 మంది ఎమ్మెల్యేలు.. 18 మంది ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంది కేసీఆర్ అన్నారు. ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కేసీఆర్ కదా..? అని ప్రశ్నించారు. సీఎల్పీల విలీనం కూడా కేసీఆరే తెచ్చాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలుపుకుని విలీనం చేసింది నువ్వే కదా? మీ మామ.. మీ నాన్న తెచ్చిన పాలసీనే కదా..? కేసీఆర్ సీఎం అయ్యాక.. రాజకీయాల్లో ఎథిక్స్ పోయాయన్నారు. బీజేపీ డైరెక్షన్‌లో కేసీఆర్ కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచాడని మండిపడ్డారు. నీతి మాలిన.. నియమాలు లేని పాలన చేశారు కేసీఆర్ అన్నారు. కేటీఆర్ పరిపాలన చేసింది తెలంగాణలో.. భాష మాత్రం ఆంధ్ర భాష మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ తాతలు విజయనగరం నుండి వలస వచ్చారని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే కేటీఆర్‌కి ఆంధ్ర భాష వచ్చింది.. హరీష్ రావుని ఎలుగు బంటి కరిచినట్టు ఉంది.. రెండు రోజులుగా ఆయన దుంకుడు చూస్తుంటే ఎలుగు బంటి కరిచింది అనిపిస్తున్నదన్నారు. లేకపోతే ఎలుగు బంటిని బీఆర్ఎస్ వాళ్ళు కరిచ్చినట్టు ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డికి.. ఉత్తమ్‌కి ఏం సంబంధం? బీజేపీ.. సందుల్లో దూరాలి అని.. వచ్చిందన్నారు. రాజకీయం చేయడం తప్పితే బీజేపీకి ఏం తెలుసు అన్నారు. కౌశిక్ పంచాయతీ విషయంలో రేవంత్, ఉత్తమ్‌కి క్లారిటీ ఉందన్నారు. రాజకీయంగా ప్రత్యర్థి నన్ను కత్తితో పొడవటానికి వస్తే.. నేను ఊరుకోనన్నారు. తిరిగి ఎదురు దాడి చేస్తాం.. అదే రాజనీతి అన్నారు. కేసీఆర్.. రేవంత్‌ని పొడవడానికి వస్తే.. చూస్తూ ఊరుకుంటారా రేవంత్.. ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రేవంత్‌దే అన్నారు.

# మాజీ సీఎస్‌కు సీఐడీ నోటీసులు

**వాణిజ్య పన్నుల శాఖలో భారీ కుంభకోణం కేసులో ఏ5గా ఉన్న సోమేశ్ కుమార్**



**వారధి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కుంభకోణంలో సీఐడీ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. సోమేశ్ కుమార్ తో పాటు మరో ముగ్గురు అధికారులకు సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చారు.

త్వరలోనే వీరి స్టేట్మెంట్లను రికార్డు చేయనున్నారు. ఈ కేసులో ఏ1గా వాణ్యిజ్య పన్నుల అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, ఏ2గా ఉప కమిషనర్ శివరామ్ ప్రసాద్, ఏ3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఏ4గా ప్లియంటో టెక్నాలజీస్ ఉండగా... సోమేశ్ కుమార్ ను ఏ5గా సీఐడీ పోలీసులు చేర్చారు.



వారధి
తెలుగు దిన పత్రిక

"వారధి దినపత్రిక" లో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉంటారు.

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
వివాహ, జన్మదిన, పదవి విరమణ శుభాకాంక్షలు
శ్రద్ధాంజలి, వర్ధంతి, మొదలగు


:: సంప్రదించండి ::

సెల్ : 9492580091

Office Mail : varadhinewspaper@gmail.com

## మొబైల్ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న యువతీ

- **అపార్ట్మెంట్ ఐదో అంతస్తు నుంచి దుంకి ఆత్మహత్య చేసుకున్న యువతీ**



**వారధి న్యూస్ హైదరాబాద్ :** ముషీరాబాద్ చిక్కడపల్లి హరి నగర్ లో అపార్ట్మెంట్ పై నుంచి కిందికి దుంకి యువతీ ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి హరినగర్ లో శనివారం మధ్యాహ్నం అపార్ట్మెంట్లోకి వచ్చిన సనా బేగం (24) ఫోన్ మాట్లాడుతూ అపార్ట్మెంట్ ఐదో అంతస్తుకు చేరుకొని ఫోన్ మాట్లాడుతూ నే అపార్ట్మెంట్ మీ నుంచి కిందికి దుంకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ను అపార్ట్మెంట్ వాసులు కళ్ళారా చూశాము అని తెలిపారు . అపార్ట్మెంట్ కింద ఉన్న వ్యక్తులు వద్దు వద్దు అని కేకలు వేసిన, అదేమీ పట్టించుకోకుండా ఆత్మహత్య చేసుకుందని అపార్ట్మెంట్ వాసులు తెలిపారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## భవిష్యత్తు భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడు అంబేద్కర్

- **తూడి మెఘారెడ్డి.**
- **అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి.**
- **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు.**

**వారధి న్యూస్ పెబ్బేరు:** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శనివారం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరం పాటించి సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళి అందుతుందని ప్రతి ఒక్కరం ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆలోచనల కార్యాచరణమే మన భవిష్యత్ తరాలకు పునాదులు అయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాల్లో మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వారి ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉన్నామని సూచించడమే అవుతుందని మనం ప్రతి ఒక్కరం మహానుభావుల ఆశయాల సాధన కోసం పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అంబేద్కర్ విగ్రహం వద్ద తాను హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ నాయకులు భాస్కర్ నాగరాజు, కోటి, శ్యాము మండల నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, భాను ప్రకాష్ రెడ్డి, కంచిరావుపల్లి గ్రామ పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్ గౌడ్ కుటుంబానికి మనోధైర్యం కలగాలి

- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ**



**వారధి న్యూస్ :**తెలంగాణ తేదేపా రాష్ట్ర నాయకులు కూన వెంకటేశ్ గౌడ్ అనారోగ్యంతో మరణించారు.శనివారం ఆయన పార్థివ దేహానికి కర్మకాండలను కుటుంబ సభ్యులు జరిపించారు. కూన వెంకటేశ్ గౌడ్ నివాసం వద్ద జరిగిన క్రతువులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,సనత్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ హాజరయ్యారు.కూన వెంకటేశ్ గౌడ్ కు పూలతో నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేశారు.ఆయన కుటుంబానికి మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.




## అంబేద్కర్ ఆశయ సాధనలో నేటి యువత నడవాలి

- **రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి.**

**వారధి న్యూస్ పెబ్బేరు:** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శనివారం డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వారికి సమాజంలో ఎంతో అభివృద్ధికి తోవ్వను ఆయన చూపారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, యాదవ్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాచాల యుగేందర్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి , పెబ్బేరు మున్సిపాలిటీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట రాముల యాదవ్, శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, మాలపల్లి మన్యం, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జి ఎమ్ ఆర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్ ఆర్ పీ ఎస్ అధ్యక్షులు



**వారధి న్యూస్, మహబూబ్ నగర్:**దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి తండ్రి కీ.శే. జి. కృష్ణారెడ్డి అకాల మరణం సందర్భంగా, శనివారం సిసి కుంట మండలం ధమాగ్నపూర్ గ్రామంలో జి ఎమ్ ఆర్ నివాసానికి ఎమ్ ఆర్ పీ ఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్, జిల్లా నాయకులు రావుల కృష్ణ, ఎల్లప్ప, గోవర్ధన్ తదితరులు విచ్చేసి వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, జి ఎమ్ ఆర్ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.

## కూల్చివేసిన మూత్ర శాలను తక్షణం పునరుద్ధరించాలని

- **కూల్చిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**
- **70 సంవత్సరాలుగా సికింద్రాబాద్ ప్రజలకు అందుబాటులో ఉన్న మూత్రశాలలు**





**వారధి న్యూస్ హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ వ్యాపార కేంద్రమైన సికింద్రాబాద్ బట్టల బజార్, శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయం సమీపంలో ఉన్న మూత్ర శాలను కూల్చివేయడంతో వ్యాపారస్తులు ఆందోళనలకు లోనయ్యారు .70 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ మూత్ర శాల బట్టల బజార్,జనరల్ బజార్ వ్యాపారస్తులకు,శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంకు వచ్చే భక్తులకు ఈ మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయి. కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ మూత్ర శాలను సంబంధించిన అధికారులచే కూల్చి వేయించారు అని సికింద్రాబాద్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,సనత్ నగర్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ నేత చీర శ్రీకాంత్ ఆరోపణ చేశారు .వ్యాపారస్తులు,ప్రజలకు అనుకూలంగా ఉన్న ఈ మూత్ర శాలను కూల్చడం అవివేకం, అనాలోచిత నిర్ణయమని చీర శ్రీకాంత్ తెలిపారు . కూల్చివేత విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో అసోసియేషన్ సభ్యులు, బీజేపీ శ్రేణులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా చీర శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ కూల్చి వేసిన మూత్ర శాలను మున్సిపల్ అధికారులు తక్షణం పునరుద్ధరణ చేయాలని, కూల్చివేతకు పాల్పడిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

- **విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే స్వతహాగా నిర్ణయాలు తీసుకోవాలి**

**వారధి న్యూస్ హైదరాబాద్ :** పిల్లలలో లీడర్ షిప్ క్వాలిటీస్ ను విద్యార్థి దశ నుండే నేర్పిస్తే , భవిష్యత్ లో వారు ఎన్నుకున్న రంగాలలో రాణిస్తారని కేర్ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు. తిలక్ నగర్ లోని కేర్ మోడల్ హై స్కూల్ లో ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీ ని నిర్వహించారు. క్రమశిక్షణ , ఏదైనా సమస్య వస్తే ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై పిల్లలకు సెమినార్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. పిల్లలకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి , గెలుపొందిన వారికి క్యాడర్ పదవిని అప్పగించామని తెలిపారు. చిన్నతం నుండే పిల్లలు స్వతహాగా ఆలోచించి , నిర్ణయాలు తీసుకొనేందుకు , వారిలో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎ. రామచందర్ రావు , ప్రిన్సిపాల్ ఆవుల పద్మ లతోపాటు టీచర్లు శిరీష , మాన్సి జైన్ , నిర్మల, వెన్నెల , ప్రశాంతి , విజయలక్ష్మి పాల్గొన్నారు.



## ఝాన్సీ నగర్ లో ప్రతిష్టించిన గణపతికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ పట్టణంలోని ఝాన్సీ నగర్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రతిష్టించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహబూబ్ నగర్ అర్బన్ మండల నయాబ్ తాసిల్దారు దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెజ్జుగం రాఘవేందర్, నయాబ్ తహసీల్దార్ దేవేందర్, గణ, కుర్మి, గణేష్, భాను, కిట్టు పాల్గొన్నారు.



## ప్రైవేటు స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ అరాచకం



**వారధి న్యూస్, బిజినపల్లి :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని మేధాన్స్ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించడం కలకలం రేపింది. 10వ తరగతి విద్యార్థి కదిరి సురేందర్ (తండ్రి పెద్దబురాన్, గ్రామం గౌరారం) పాఠశాలకు 10 నిమిషాలు ఆలస్యంగా రావడంతో, రమేష్ అతడిని దద్దుర్లు ఏర్పడే విధంగా దాడి చేశారు. దీనిపై విద్యార్థి తల్లిదండ్రులు ప్రశ్నించగా, వారికి కూడా రమేష్ అమర్యాదగా ప్రవర్తించినట్లు సమాచారం. మైదాన్స్ పాఠశాలను రమేష్ లీజుకు తీసుకుని నడిపిస్తున్నాడు. ఇదే పాఠశాలలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ, తల్లిదండ్రులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సందర్భంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని, దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

ఈ విషయాన్ని తెలుసుకున్న బిజినపల్లి ఎస్సై నాగశేఖర్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించి, న్యాయం చేయబడుతుందని హామీ ఇచ్చారు.



## ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ కురుమయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్ కురుమయ్యపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శనివారం, ఆసుపత్రి ప్రాంగణంలోని గణేష్ మండపంలో జరిగిన లడ్డు వేలం పాట కార్యక్రమంలో కురుమయ్య మద్యం సేవించి, అసభ్య పదజాలంతో ఏఐటీయూసీ ఆసుపత్రి బ్రాంచ్ నేతలపై దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జరీనా కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ, కురుమయ్యపై గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని, ఇప్పటికే వైద్యారోగ్య శాఖకు సర్దుబాటు చేయడం జరిగిందని తెలిపారు. కురుమయ్య తీరుతో ఆసుపత్రి సిబ్బందిలో వైషమ్యాలు, విద్వేషాలు పెరుగుతున్నాయని, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జే. నరసింహ, చెన్నయ్య, యాదయ్య, రాఘవేందర్, అంజి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన రాజగోపాల్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:**దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ గవినోల్ల కృష్ణారెడ్డి మరణించడంతో, శనివారం ఆయన నివాసం దబగ్న పూర్ గ్రామంలో మధుసూదన్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వారు స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి, మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంతాపం వ్యక్తం చేశారు.

## అశ్విని చంద్రశేఖర్‌కు ఆచార్య దేవో భవ జాతీయ పురస్కారం




**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** విధి నిర్వహణలో మరియు సమాజ సేవలో విశేష సేవలందిస్తున్న దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్‌కు ఆచార్య దేవో భవ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి పురస్కరించుకుని, యువతేజం ట్రస్టు మరియు కలాం విజన్ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మాజీ రాష్ట్రపతి దివంగత వి.వి. గిరి మనుమడు డాక్టర్ జి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై, 136 మంది ఉపాధ్యాయులకు ఆచార్య దేవో భవ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేశారు. అందులో భాగంగా, మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం ఎస్‌జీటీ ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్‌కు ఈ ప్రతిష్టాత్మక అవార్డును డాక్టర్ జి. సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందజేశారు.



## వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై నాగ శేఖర్ రెడ్డి దంపతులు

**వారధి న్యూస్, బిజినపల్లి:** మండల కేంద్రంలోని సంతోష్ నగర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద ఎస్సై నాగ శేఖర్ రెడ్డి దంపతులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, అందులో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సంతోష్ నగర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కాలనీవాసులు, గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు జశ్వంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, శివ, మల్లయ్య, పవన్, మహేష్, వినయ్ కుమార్, మల్లేష్, సురేష్, శివకృష్ణ, శ్రీకాంత్, చరణ్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పెండింగ్ జీతాలు చెల్లించాలి

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెండు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ, శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్, ప్లంబర్, ల్యాబ్ టెక్నీషియన్, ఆక్సిజన్, టైలరింగ్, దోబి, డ్రైవర్స్, అటెండర్స్, ఆపరేటర్స్ తదితర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు, డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌ను శాలువాతో సన్మానించారు.తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. సురేష్, బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ, "కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సకాలంలో వేతనాలు అందకపోవడం అన్యాయమని, జీవనం కొనసాగించడం కష్టమవుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా, జీవో నెంబర్ 60 ప్రకారం 30% పిఆర్సి పెరుగుదల అమలుకాని కొన్ని విభాగాల సిబ్బందికి ఇప్పటికీ వేతనాలు పెరగడం లేదని, పెరిగిన వేతనాలతో సహా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, కోటేశ్వర్ రెడ్డి, బుచ్చట, పాండు, ఆంజనేయులు, మరియు సిబ్బంది శ్రీనివాస్, చెన్నకేశవులు, రంజిత్, సునీత, సురేఖ, జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు అల వేంకటేశ్వర రెడ్డి

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు కాలనీ గణేష్ విగ్రహాన్ని, రైతు కాలనీ గణేష్ యువజన సంఘం ఆహ్వానం మేరకు, బిఆర్ఎస్ నాయకులు కేబిఆర్ గౌడ్‌తో కలిసి మాజీ శాసనసభ్యులు అల వేంకటేశ్వర రెడ్డి దర్శించుకున్నారు. అలాగే, రేకులం పల్లి, వెంకంపల్లి, పేరూరు గ్రామాల్లో నెలకొల్పిన గణనాథుని విగ్రహాలను కూడా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా, కౌకుంట్ల మండలానికి చెందిన బిఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ ఉత్సవం

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ లో శనివారం రోజు ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ మీటింగ్ జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల అమ్మమ్మలు, నాయనమ్మలు, తాతయ్యలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ చిన్నతనంలో పాఠశాల అనుభవాలను పంచుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు కేవలం చదువుకే ప్రాధాన్యత ఇచ్చేవారని తెలిపారు, అయితే ఇప్పుడు ఢిల్లీ వరల్డ్ స్కూల్ లో చదువుతోపాటు ఇతర కార్యక్రమాలకు కూడా పెద్ద ప్రాధాన్యత ఇస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా పలువురిని శాలువాతో సన్మానించి, గ్రాండ్ పేరెంట్స్ తో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రాండ్ పేరెంట్స్ ఇలాంటి ఉత్సవాలకు పిలిచినందుకు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ సరితా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, గ్రాండ్ పేరెంట్స్ తో విద్యార్థులకు మంచి అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు.



## వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురావాలి

- **చింతలన్న**

**వారధి న్యూస్, అమరచింత:** అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో వ్యవసాయ కూలీల కోసం నిర్వహించిన సమావేశంలో, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలన్న మాట్లాడుతూ, వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురావడం లేదని విమర్శించారు.
చింతలన్న ప్రకారం, ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు పని భద్రత కల్పించడంలో విఫలమయ్యాయన్నారు. ఉపాధి హామీ చట్టం అమలు విషయంలో లోపాలు ఉన్నాయనీ, పని కూలీలకు సరైన డబ్బులు చెల్లించకపోవడం, పనిముట్లు అందించకపోవడం వంటి సమస్యలు ఉందని చెప్పారు.ఇక, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ కూలీల చట్టాన్ని తీసుకురావాలని, ప్రస్తుతం నడుస్తున్న ఉపాధి హామీ కార్యక్రమాన్ని 200 రోజులు కొనసాగించాలని, వారానికి ఒకసారి బిల్లులు ఇచ్చే విధానం ఉండాలనీ, 55 సంవత్సరాల పైబడిన కూలీలకు పింఛన్ అవకాశాలు కల్పించాలని, అలాగే 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మురళి, వెంకటన్న మరియు ఇతరులు పాల్గొన్నారు.





# ప్రకృతి రక్షణ కోసం మట్టి గణపతి పూజ

- **నిరంజన్ రెడ్డి దంపతులు**

**వారధి న్యూస్,వనపర్తి :** హనుమాన్ టేకిడ్ లో బాలంజనేయ యువకుల ప్రతిష్ఠించిన మట్టి గణపతికి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మరియు సింగిరెడ్డి వాసంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, నిరంజన్ రెడ్డి ప్రకృతి పర్యావరణాన్ని కాపాడటానికి మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలు పొందాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో, బాలంజనేయ యువకులు నిరంజన్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ ఉంగ్లమ్ అలేఖ్య, డాక్టర్ ద్యానియల్, స్టార్ రహీమ్, మరియు ఇతరులు పాల్గొన్నారు.



## అవార్డ్ గ్రహీతను సన్మానించిన చిన్నారెడ్డి

**వారధి న్యూస్, పెద్దమందడి:** రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ హెడ్మాస్టర్ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్‌ను, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి వనపర్తి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా, చిన్నారెడ్డి గౌరవప్రదమైన ఈ అవార్డు అందుకున్న శంకర్ గౌడ్ గత ముప్పై అయిదు సంవత్సరాలుగా విద్యా మరియు సమాజ సేవలో గొప్ప కృషి చేసినవాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఎల్లాస్వామి, నాయకులు రాములు యాదవ్, అశోక్ రెడ్డి, వేణాచారి, రేడియంట్ స్కూల్ అధినేత దేశ్ రాములు, వ్యాఖ్యాత బైరోజు చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక జీవో అవసరం

- **టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక జీవో జారీ చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ కోరారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో 22 వేల జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చినప్పటికీ, వాటిలో చాలా మంది పైరవీ కార్లకు మాత్రమే జారీ చేయడం జరిగినది అని విమర్శించారు. జర్నలిస్టుల ఆరోగ్య రక్షణ కోసం హెల్త్ కార్డులు అందించాలని, నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో టియుడబ్ల్యూజే (ఐజేయు) పటిష్టం చేసేందుకు కొల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టులు ఐజేయులో చేరడం ఒక శుభ సూచన అని పేర్కొన్నారు. కొల్లాపూర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక జీవో జారీ చేయాలని, ప్రభుత్వాలు దీన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు, రాష్ట్ర నాయకులు కన్నయ్య, జిల్లా నాయకులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 20 మంది జర్నలిస్టులను ఐజేయు లో చేరినందుకు స్వాగతించారు.




## హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా జాగ్రత్తగా ఉండండి

- **అవగాహన సమావేశంలో కళావతి**

**వారధి న్యూస్, మధనపూర్:** మధనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో, హెచ్ఐవి మరియు ఎయిడ్స్ వ్యాప్తి నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని కళావతి సూచించారు. హోప్ ఎన్జీఒ మరియు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో, హెచ్ఐవి, ఎయిడ్స్ రక్త మార్పిడి, సూదులు, సిరంజీలు, తల్లి నుండి బిడ్డకు, అసంరక్షిత లైంగిక సంపర్కం వంటి నాలుగు ప్రధాన మార్గాల ద్వారా వ్యాప్తి చెందవచ్చు అని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపధ్యాయులు ఆంజనేయులు, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది సుప్రియ, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన ర్యాలీకి భారీ బందోబస్తు

- **అడిషనల్ ఎస్పీ వెల్లడి**

**వారధి న్యూస్ ,వనపర్తి క్రైమ్:** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని, వినాయక విగ్రహాల నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ తెలిపారు. పండుగ సందర్భంగా, వనపర్తి పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జన ర్యాలీని సురక్షితంగా నిర్వహించేందుకు, నల్ల చెరువులో విగ్రహాల నిమజ్జనం ఏర్పాటు చేయడం ఆనవాయితీ. ఈ ర్యాలీ పట్టణం, ప్రధాన రహదారులు, పాలిటెక్నిక్ కాలేజ్, రాజీవ్ చేర్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ ద్వారా జరుగుతుంది. భద్రతా చర్యల కోసం, మేడ్చల్ ట్రైనింగ్ సెంటర్ నుండి 95 ట్రైనీ ఉమెన్ కానిస్టేబుల్‌లు వనపర్తి జిల్లాకు పంపబడ్డారు. నిమజ్జన ర్యాలీ ఉదయం 10 గంటలకు ప్రారంభమై, రాత్రి వీలైనంత త్వరగా ముగించాలన్నవి ప్రజలకు అడిషనల్ ఎస్పీ విజ్ఞప్తి చేశారు.శనివారం సాయంత్రం, ట్రైనీ కానిస్టేబుల్‌లకు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుని దర్శించుకున్న చైర్ పర్సన్ మేకల రమ్య

**వారధి న్యూస్, కొల్లాపూర్:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు శనివారం పలు గణేష్ మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరో వార్డులో ఆజాద్ యువక బృందం మరియు హనుమాన్ యువక బృందం కమిటీ సభ్యుల ఆహ్వానంతో సత్యనారాయణ స్వామి వ్రతం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, ఒకటో మరియు 9వ వార్డులో పలు గణనాధులను దర్శించి, కొల్లాపూర్ పట్టణ ప్రజల కోసం సుఖ సంతోషాలు, పాడిపంటల సమృద్ధి కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మేకల రమ్య నాగరాజును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ నయుమ్ గణేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కానిస్టేబుల్ పై సస్పెన్షన్

- **విధుల్లో అలసత్వం కారణంగా చర్య**

**వారధి న్యూస్, వనపర్తి క్రైమ్ :** వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ పిసి నెంబర్ 2456 పై సస్పెన్షన్ వేటు పడింది. విధుల్లో అలసత్వం వహించినందుకు ఈ చర్య తీసుకోబడ్డది. జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు ఈ నిర్ణయం తీసుకోబడ్డది. గతంలో, ఎస్.పి. ఉత్తర్వుల ప్రకారం, ట్రాఫిక్ విధుల గురించి వెళ్ళాల్సిన కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, తగిన విధిగా విధులు నిర్వహించకపోవడంతో, పెబ్బేరు ఎస్సైతో గొడవ పెట్టుకొని, అతని వ్యక్తిగత లాప్‌టాప్‌ను ధ్వంసం చేశాడు. ఈ విషయాన్ని ఎస్సై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయగా, కొత్తకోట సీఐ ఈ వ్యవహారంపై విచారణ జరిపి, జిల్లా ఎస్పీకి నివేదిక పంపించారు. నివేదిక ఆధారంగా, కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్‌ను సస్పెండ్ చేయడం జరిగింది.డిపార్ట్మెంట్ పరిధిలో విధుల్లో అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



వారధి
తెలుగు దిన పత్రిక
www.vaaradhinews.com





## జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిమజ్జనం సందర్భంగా ఆహారం,నీళ్లు పంపిణీ

- నిమజ్జనం లో 1500 మంది సిబ్బంది, అధికారులు పాల్గొంటారు
- జిహెచ్ఎస్ కమిషనర్ ఆమ్రాపాలి

**వారధి న్యూస్ , హైదరాబాద్:** ఈ నెల 17 న గణేష్ నిమజ్జనం సందర్భంగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఆహారం, నీళ్లు పంపిణీ కి పూర్తి ఏర్పాట్లు చేశాము అని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. 17న జరగబోయే నిమజ్జనం కార్యక్రమంలో 1500 మంది జిహెచ్ఎంసి సిబ్బంది ,అధికారులు పాల్గొంటారు . హైదరాబాదు లోని ట్యాంక్ బండ్ తో పాటు ఇతర చెరువుల దగ్గర గణేష్ నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు చేసాము అని వెల్లడించారు.





## ప్రజాపద్దుల కమిటీ సభ్యునిగా యెన్నెం శ్రీనివాస్ రెడ్డి


**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీకి మహబూబ్ నగర్ జిల్లా శాసనసభ్యులు యెన్నెం శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా, మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుగళ్ల సాయిబాబా గారిచే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. `20242025 సంవత్సరానికి, ఈ కమిటీ సభ్యునిగా యెన్నెం శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు సంబంధించి ఎస్సీ సప్లై నిధులు మరియు జనరల్ నిధులను సమర్థంగా వినియోగించి, ఎస్సీ వాడల్లో మౌలిక సదుపాయాలు అందించడంలో కీలకపాత్ర పోషించనున్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, యెన్నెం శ్రీనివాస్ రెడ్డి గారిని సన్మానించడం జరిగింది.




## ఘనంగా గాంధీ మెడికల్ కాలేజీ 70వ. ఫౌండేషన్ డే

- నిరు పేద మెడికల్ స్టూడెంట్ కు ప్రతి నెల రూ 3500. లు

**వారధి న్యూస్, హైదరాబాద్ :** గాంధీ ఆసుపత్రిలో నిరు పేద మెడికల్ స్టూడెంట్ కు కోర్స్ పూర్తయ్యే వరకు ప్రతి నెల రూ.3,500 లు అందిస్తామని గాంధీ అలుమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. జీ. ఆర్. లింగమూర్తి అన్నారు. శనివారం గాంధీ మెడికల్ కాలేజీ 70 వ ఫౌండేషన్ డే వేడుకలు అలుమ్ని భవనంలో ఘనంగా జరిగాయి. గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ఇందిరా , ఆలుమ్ని ప్రతినిధులు వెంకట్ రత్నం, ప్రతాప్ రెడ్డి , విజయరావు , చంద్రశేఖర రావు , గోపికృష్ణ , ఐఏఎస్ అధికారులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.




## ఖైరతాబాద్ గణేష్ ను దర్శనానికి ఆదివారం ఒక్కరోజే అనుమతి

- కమిటీ సభ్యులకి కీలక నిర్ణయం

**వారధి న్యూస్ హైదరాబాద్ :** ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. నగర వాసులకు బడా గణేష్‌ను దర్శించుకోవడానికి ఆదివారం ఒక్కరోజె అనుమతిస్తున్నామని కమిటీ తెలిపింది. మంగళవారం రోజు నిమజ్జం ఉండడంతో సోమవారం మండపాన్ని తొలగించడానికి వెల్డింగ్ పనులతో పాటు ఇతర పనులు ఉండడంతో సోమవారం అనుమతించపోమని కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.





## డా. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కలసి కృషి చేద్దాం

- రాచాల యుగంధర్ గౌడ్

**వారధి న్యూస్, పెబ్బేరు:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కలసికట్టుగా కృషి చేయాలని బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం, వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నిర్వహించిన డా: బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, విగ్రహాలను జయంతి, వర్ధంతి సందర్భాల్లో నివాళులుగా మాత్రమే కాదు, ఆ మహనీయుని స్ఫూర్తిని పొందే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు.అంబేద్కర్ మహనీయుడి వల్ల నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని, 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయశాఖ మంత్రి అయ్యారని, తమ పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి కీలక చట్టాలు, సంస్కరణలు రూపొందించారని చెప్పారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, ఈ మేరకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా ఇంకా అసమానతలు ఉన్నాయని, అసమానతలేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాచాలను శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.




## కురిసిన వర్షా లకు కూలిన ఇళ్ళు

- ప్రాణాలతో బయటపడిన రిక్షా కార్మికుడికి మున్సిపల్ చైర్మెన్ పరామర్శ

**వారధి న్యూస్, కొత్తకోట:** మున్సిపాలిటీ కేంద్రం లోని 14వ వార్డులో రిక్షా కార్మికుడు అశోక్ నివసిస్తున్న ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు నిద్రిస్తున్న సమయంలో పడిపోయింది. ఇంటి పై మిద్దె కూలడంతో అశోక్ ప్రాణాలతో బయటపడ్డాడు.
ఈ విషయం తెలిసిన తర్వాత, మున్సిపల్ చైర్మెన్ పొగాకు సుఖేషిని విశ్వశ్వర్, వైస్ చైర్మెన్ బీసం జయమ్మ, మాజీ జడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్, ఆ వార్డు కౌన్సిలర్ పద్మ అయ్యన్న, కౌన్సిలర్లు ఖాజా మైనోద్దిన్, చింతలపల్లి సంధ్యా, రవీందర్ రెడ్డి, BRS పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు భీమా ప్రసన్న లక్ష్మి బంగారయ్య, BRS నేతలు వినోద్ సాగర్, చీటూ లు అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, మానోధైర్యం అందించారు.మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు తో మాట్లాడి, ప్రభుత్వ తరపున ఆర్థిక సహాయం అందించేందుకు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆశ్రయం కల్పించాలని కోరారు. ఇల్లు పడిపోయి, దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న అశోక్‌కు ఆర్థిక సహాయం చేసి, మానోధైర్యం అందించారు.




## మరిపెడ గ్రామాల్లో వైద్య శిబిరాలు

- 150 మందికి ఆరోగ్య పరీక్షలు

**వారధి న్యూస్, మరిపెడ:** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో, మండలంలోని వరద ముంపు గ్రామాలు అయిన సీతారాం తండ, బాలిం ధర్మారం, ఉల్లేపల్లి, వీరారం గ్రామాలు మరియు మరిపెడ మున్సిపాలిటీ కొత్త తండాలో వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ శిబిరాల్లో మొత్తం 150 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు.జీవనశైలి మార్పులు మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాలు వచ్చినప్పుడు స్థానిక వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని డాక్టర్ గుగులోతు రవి సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సిరి, సూపెర్వైసోర్స్ కృష్ణ, లక్ష్మి కుమారి, నర్సయ్య, ఎఎన్ఎం లు తులసి, పద్మ, రాములమ్మ, ఝాన్సీ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఘన సన్మానం

**వారధి న్యూస్, వికారాబాద్:** హైదరాబాద్‌లో శనివారం, వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా టిసిసిబి డైరెక్టర్ ఎస్. రవీందర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దారాసింగ్, యాలాల పి ఎస్ ఎస్ చైర్మన్ ఎస్. రవీందర్ గౌడ్, బషీరాబాద్ పిసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, రాము నాయక్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శోభారాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, యాలాల మండల సీనియర్ నాయకులు భీమయ్య, గురురాజు జోషి, బషీరాబాద్ మండల సీనియర్ నేతలు శంకర్ రెడ్డి, తాండూరు మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ తదితరులు ఈ సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా, కార్యాకర్తలకు నాయకులు అండగా ఉండి వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.
అలాగే, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కే. కేశవ



రావును టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మేయర్ విజయలక్ష్మీతో కలిసి మర్యాదపూర్వకంగా కలసి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సత్కరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులుగా నియమితులైన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని కూడా సన్మానించారు.



## బైక్ దొంగల అరెస్ట్: 17 బైకులు, 1 స్కూటీ స్వాధీనం

**వారధి న్యూస్, మెదక్:** జల్సాలకు అలవాటుపడి ద్విచక్ర వాహనాలను దొంగలించి, శనివారం అరెస్టు చేయబడిన దొంగలపై చర్యలు తీసుకున్నారు. 17 బైకులు, 1 స్కూటీని స్వాధీనం తీసుకున్నట్లు మెదక్ ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శివంపేట ఎస్ఐ అందించిన నమ్మదగిన సమాచారం ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, జిల్లా సిసిఎస్ టీం సహాయంతో విచారించారు. నిందితుడు జర్పుల మోహన్, రూప్లా తాండాకి చెందిన వ్యక్తి, ఇళ్ల ముందర, పార్కింగ్ స్థలాల్లో ద్విచక్ర వాహనాలను గుర్తించి దొంగలిస్తాడు. ఆ వాహనాలను తక్కువ ధరకు నర్సాపూర్ మండలం రెడ్డిపల్లికి చెందిన ఎర్ల నరేష్ కు అమ్ముతుండగా గుర్తించారు.నిందితుడు సుమారు 18 చోరీలను అంగీకరించాడు, వీటిలో 17 బైకులు మరియు 1 స్కూటీ గుర్తించబడింది. నిందితులను రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో భాగంగా పని చేసిన తూప్రాన్ డిఎస్పీ వెంకట రెడ్డి, తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, సీసీఎస్ ఇన్స్పెక్టర్ తిరుమలేశ్, శివంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, సీసీఎస్ సిబ్బంది ప్రశాంత్, దత్తు, రాము, చిట్టిబాబు, శివంపేట కానిస్టేబుళ్లు గోపాల్, మహేందర్, జాన్, రాజులకు ఎస్పీ అభినందనలు తెలుపుతూ రివార్డ్ అందజేశారు.



## వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వారధి న్యూస్, భువనగిరి:** శనివారం, భువనగిరి పట్టణంలోని వినాయక మండపాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.
వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. 17వ వార్డు గంజ్ మార్కెట్ యార్డ్‌లో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో, స్థానిక వార్డు సభ్యులు చెన్న స్వాతి మహేష్, వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్, మండల పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు ఇరపాక నరసింహ, కైరంకోండ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో జనగాం సాయి కుమార్, తాంగేళ్లపల్లి రవి కుమార్, శ్రీవాణి, శరత్, మహేష్ వంటి ప్రముఖులు కూడా పాల్గొన్నారు.



## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలు

- ప్రొఫెసర్ హరగోపాల్ తీవ్ర విమర్శలు

**వారధి న్యూస్, కుషాయిగూడ:** విద్యారంగంపై ప్రభుత్వ విధానాలు, మత రాజకీయాల ప్రభావం తీవ్రంగా ఉంటున్నాయని ప్రొఫెసర్ హరగోపాల్ శనివారం రాత్రి నిర్వహించిన జన విజ్ఞాన వేదిక 5వ రాష్ట్ర మహాసభలో వ్యాఖ్యానించారు.ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల స్వతంత్రతను హరిస్తూ, విద్యా విధానాలను వక్రీకరిస్తున్నాయని ఆయన తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో యూనివర్సిటీలకు కేటాయింపులను 60 శాతం తగ్గించడమే దీనికి నిదర్శనమన్నారు.అంబానీ యూనివర్సిటీకి 1000 కోట్లు కేటాయించి, విద్యను నిర్బంధం చేస్తున్నారని, ఒకే భావజాలాన్ని పెంపొందించే వారిని విశ్వవిద్యాలయాల్లో నియమిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్ 'ప్రగతికి తొలిమెట్టు ప్రశ్న' అనే అంశంపై మాట్లాడుతూ, సమాజ పురోగతి కి ప్రశ్నలే కీలకమని, హేతువాదులు తమ పద్ధతులను మారుస్తూ, ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు.పోషకాహార నిపుణులు, ఉపాధ్యాయులు సమాజం శ్రేయస్సు కోసం కీలక పాత్ర పోషించాలని, విద్యా విధానంలో నైతిక విలువల పునరుద్ధరణ అవసరమని సూచించారు.ఈ సమావేశంలో జీవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్, కోశాధికారి వరప్రసాద్, సెక్రటరీ సభ్యులు ఆనంద్ కుమార్, రాజా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

6
ఆదివారం,
15.09.2024
వారధి
తెలుగు దిన పత్రిక
www.vaaradhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**వారధి న్యూస్, ముద్ర మల్కాజిగిరి:** ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత వహించాలి మరియు ప్రజలను వేధించవద్దని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శనివారం పేర్కొన్నారు. బోడుప్పల్‌లో వక్ఫ్ స్థలాల పరిశీలన సందర్భంగా జెపిసి మెంబర్ డీకే అరుణతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా, ప్రజల ఆక్రోశం మరియు దుఃఖాన్ని ప్రభుత్వానికి తెలియజేసి సమస్యలు పరిష్కరించడమే లక్ష్యమని వెల్లడించారు. "ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇచ్చిన తర్వాత బ్యాంకు రుణాలు తీసుకొని ఇల్లు కట్టుకున్న వారికి వేధింపులు ఎందుకు?" అని ప్రశ్నించారు.

ఈటల రాజేందర్, "హైడ్రా వచ్చిన తర్వాత భయపడాల్సిన అవసరం లేదు. హైడ్రా పిచ్చోని చేతిలో పెట్టినట్లుగా భావిస్తున్నాను" అని అన్నారు. ఎల్.బి నగర్‌లో 118 జీవో ఇచ్చిన తర్వాత ఇళ్ళను అమ్ముకొనే అవకాశాన్ని లేకుండా చేసి కేసీఆర్ మోసపార్కున్నారు అని ఆరోపించారు.

దేవరయంజాల్, బోడుప్పల్ వంటి ప్రాంతాల్లో వక్ఫ్ భూములు పేరుతో వేలాది కుటుంబాలు బాధపడుతున్నాయని, దీనికి శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ నుంచి తగిన చర్చ జరపాలని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. "ప్రజల జీవితాలతో చెలగాటం ఆపాలి. ప్రజలను భయపెడితే, మీరు ఒక నిర్దిష్ట కాలపరిమితి కోసం మాత్రమే అధికారంలో ఉన్నారు" అని హెచ్చరించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కి నష్టం జరుగుతోందని, వ్యాపారాలు పడిపోతున్నాయని మరియు రిజిస్ట్రేషన్ల సమస్యలను ప్రస్తావించి, ప్రభుత్వ చర్యలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు.



## గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ

**వారధి న్యూస్, కోదాడ:** గణేష్ నిమర్జన ఏర్పాట్లను సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శనివారం పరిశీలించారు. కోదాడ పట్టణంలో నిమర్జనం జరిగే పెద్దచెరువు ప్రాంతాన్ని పరిశీలించి, పకడ్బందీ చర్యలను చేపట్టినట్లు వివరించారు.ఎస్పీ మాట్లాడుతూ, నిమర్జన కార్యక్రమం శాంతియుతంగా ముగిసేలా, పోలీసు సూచనల ప్రకారం నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా పరంగా క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామని, ఇతర శాఖలతో సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు.డీజే సౌండ్ సిస్టం, బాణసంచా కాల్చడం వంటి అనవసర చర్యల్ని నివారించాలని, యువత సంయమనం పాటించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు నిమర్జన ప్రాంతంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, కోదాడ డి.ఎస్పీ ఎం. శ్రీధర్ రెడ్డి, పట్టణ సిఐ టి. రాము, ఎస్సైలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మరియు కుమారులపై కేసులు

- కేశంపేట్ పోలీసులపై దాడి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు

**వారధి న్యూస్, షాద్ నగర్:** షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మరియు అతని కుమారులు రవి యాదవ్, మురళి యాదవ్ లపై బి.ఎన్.ఎస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదయ్యాయి. గురువారం, హైదరాబాద్ లో జరిగిన ఘర్షణలో భాగంగా, ఎమ్మెల్యేలు హరీష్ రావు, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి తో పాటు మరికొంతమంది నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాతావరణాన్ని శాంతపరచడానికి, పోలీసులు వారిని షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే, మార్గమధ్యంలోని కొత్తపేట గ్రామంలో, అంజయ్య యాదవ్ కుమారులు మరియు వారి అనుచరులు, పోలీసు వాహనాన్ని అడ్డుకుని, దాడి చేసి బస్సు అద్దాలను పగలగొట్టి, పోలీసు విధులకు ఆటంకం కలిగించారు. ఈ నేపథ్యంలో, రవి యాదవ్, మురళి యాదవ్, నవీన్, జమాల్, లక్ష్మణ్, జగన్, బంద నిరంజన్, మల్లయ్య, సుధాకర్, వెంకట్ రెడ్డి, ధన్ రాజ్ రెడ్డి తదితరులపై క్రైమ్ నెంబరు 196/2024 ప్రకారం బిఎన్ఎస్ యాక్ట్ సెక్షన్లు 126, 132, 189/2, 191/2 r/w 190 కింద కేసులు నమోదు చేశారు.

అలాగే, కేశంపేట పోలీస్ స్టేషన్‌కు చేరిన అంజయ్య యాదవ్ మరియు అతని కుమారులు, తమ అనుచరులతో కలిసి, పోలీసు విధులకు ఆటంకం కలిగించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసినట్లు ఎఎస్ఐ నరసింహులు ఫిర్యాదు చేశారు. ఈ ఆధారంగా, క్రైమ్ నెంబర్ 197/2024 ప్రకారం, అంజయ్య యాదవ్, రవి యాదవ్, మురళి యాదవ్ మరియు వారి అనుచరులపై బిఎన్ఎస్ యాక్ట్ సెక్షన్లు 126(2), 132, 189 r/w 190 కింద కేసు నమోదు చేశారు.




## జర్నలిస్టులకు అండగా ఉంటామని పేర్కొన్న మాజీ మంత్రి హరీష్ రావు

**వారధి న్యూస్, సిద్దిపేట:** శనివారం, సిద్దిపేటలో అర్బన్ మీడియా పాయింట్ కార్యాలయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. పూజా కార్యక్రమం నిర్వహించి, అర్బన్ కమిటీకి ఆశీర్వచనం తెలిపారు. ఈ సందర్భంగా, హరీష్ రావు మాట్లాడుతూ, "అర్బన్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మేము ఎప్పుడు అండగా ఉంటాం. సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగాలని, జర్నలిజంలో మరింత రాణించాలని కోరుకుంటున్నాను," అని తెలిపారు.హరీష్ రావు, అర్బన్ మీడియా కమిటీని అభినందించారు మరియు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, నిర్బంధాలు సమాజానికి ముప్పుగా మారుతున్నాయని, వారికి గౌరవం ఇవ్వాలని సూచించారు.

ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ, "అర్బన్ మీడియా జర్నలిస్టులు దినదినాభివృద్ధి చెందడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలి," అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, స్థానిక కౌన్సిలర్ సంపత్ రెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు రంగాచారి మరియు పత్రికల జిల్లా స్టాఫర్లు, రిపోర్టర్లు పాల్గొన్నారు.



## శివ్వంపేటలో బైక్ దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు

- పోలీసులకు ప్రజల సహకారం అవసరం: ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**వారధి న్యూస్, హత్నూర్:** మెదక్ జిల్లా శివ్వంపేటలో వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఒక దొంగను పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. శనివారం, శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించారు.నమ్మదగిన సమాచారం ఆధారంగా, శివ్వంపేట పోలీసులు కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని రూప్లా తండాకు చెందిన 27 ఏళ్ల జర్పుల మోహన్‌ను అరెస్ట్ చేశారు. మోహన్ ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి, నర్సాపూర్ మండలంలోని నరేష్ అనే వ్యక్తికి తక్కువ ధరకు అమ్మేతాడు అని వెల్లడైంది.

ఈ కేసులో 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు, వీటి విలువ సుమారు 6.15 లక్షలు అని అంచనా. డిఎస్పీ వెంకట్ రెడ్డి, తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, ఎస్సై మహిపాల్ రెడ్డి మరియు ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.దొంగతనాలను నివారించడంలో ప్రజల అప్రమత్తత మరియు పోలీసులకు సహకారం అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. శివంపేట మండలం చండీ గ్రామంలో పెళ్లి సమయంలో మోహన్ దొంగతనం చేస్తుండగా, గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారు.




## రామదాస్ సాహితీ కళా సేవా సంస్థ పుస్తకావిష్కరణ సంబరాలు

- డాక్టర్ దూత రామ కోటేశ్వరావు కి ఘన సన్మానం
- పుస్తకావిష్కరణలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం ప్రత్యేక అతిథి

**వారధి న్యూస్, ఖమ్మం:** నేలకొండపల్లి మండలంలోని సుర్దేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ దూత రామ కోటేశ్వరావు ఆధ్వర్యంలో రామదాస్ సాహితీ కళా సేవా సంస్థ పుస్తకావిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఎన్టీఆర్ జిల్లాలోని పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమంలో, డాక్టర్ దూత రామ కోటేశ్వరావు రచించిన "గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి చరితం", "శివోహం" మరియు మోదేపల్లి శీనమ్మ రచించిన "శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దివ్య కథనం" మరియు "శ్రీ సాయినాథ సవన మంజరీ" అనే పుస్తకాలను మాజీ మంత్రి నెట్టెం రఘురాం చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంలో, డాక్టర్ దూత రామ కోటేశ్వరావు ను శాలవాలుతో సత్కరించారు, ఆయన సాహిత్య మరియు ఆధ్యాత్మిక రంగాల్లో చేసిన సేవలను అభినందించారు. కార్యక్రమంలో కవి, రచయిత సాధనాల వెంకటస్వామి నాయుడు, తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షులు మోటూరి నారాయణరావు, ఇష్టపదుల సృష్టికర్త అడిగోప్పుల సదయ్య, కవి ముక్కా సత్యనారాయణ, శీనమ్మ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, మరియు డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ఉత్సవాలలో ఆకతాయిల పై షి టైమ్స్ పంజా

- 285 మంది ఆకతాయిలు పోలీసుల అదుపులో

**వారధి న్యూస్ హైదరాబాద్ :** గణేష్ ఉత్సవాలలో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన ఆకతాయిల పై హైదరాబాద్ పోలీసులు కొరడా ఝుళిపించారు. మొత్తం 285 మంది ఆకతాయిలను షి టీమ్ అదుపులో తీసుకున్నారు. గణేష్ ఉత్సవాలలో మహిళాల భద్రత పై షి టీమ్ ప్రత్యేక నిఘా పెట్టిందని మహిళా పోలీస్ విభాగం తెలిపింది . బహిరంగ ప్రదేశాలలో, గణేష్ ఉత్సవాల సందర్భంలో మహిళల పట్ల సభ్యంగా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు ఉంటాయయి అని షిటీమ్ అధికారులు తెలిపారు .




## వరద బాధితులకు ఐదు సెంట్ల స్థలాల కోసం పోరాటం కొనసాగుతుంది

- రెవెన్యూ అధికారులు హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) పార్టీ, వరద బాధితుల పోరాట సంఘం

**వారధి న్యూస్, చర్ల:** చర్ల మండల కేంద్రంలోని డివికె భవనంలో వరద బాధితుల పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో వరద బాధితులకు ఐదు సెంట్ల ఇల్లు ఇవ్వాలని అధికారులకు చేసిన వినతులు తీరకపోవడం, రెవెన్యూ అధికారులు ఇచ్చిన హామీ నిలబెట్టకపోవడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తనవంతు సర్వే చేసి వరద బాధితులను గుర్తించి, ప్రభుత్వ భూములను సర్వే చేసి బహిర్గత పరచాలని, వరద బాధితులకు శాశ్వత నివాసం కోసం ఐదు సెంట్ల స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వరద బాధితుల సమస్యను సరైనంగా పరిష్కరించలేదని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ కొత్తగా ఇల్లు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ భూములను గుర్తించి అందరికీ ఇల్లు ఇవ్వాలని, దానికి అవసరమైన ఒత్తిడి తెచ్చేందుకు, ఈనెల 20న తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. వరద బాధితుల పోరాటం సాగడం, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు మరియు ప్రముఖులు కూడా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు కొండా కౌశిక్, చెన్నం మోహన్, పూజారి సామ్రాజ్యం, ప్రశాంత్, గౌర్ల నాగమణి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథ ఆవిష్కరణ

**వారధి న్యూస్, సూర్యాపేట:** శనివారం, స్థానిక సుధా బ్యాంక్ ఆడిటోరియంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో "సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం" అనే గ్రంథం ఆవిష్కరించబడింది. ఈ ఆవిష్కరణ సభను తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గ్రంథ కమిటీ కన్వీనర్ పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, పరిషత్ ప్రధాన కార్యదర్శి ఆచార్య జుర్రు చెన్నయ్య, సిల్మా నాయక్, రింగు రామ్మూర్తి తదితరులు విచ్చేశారు .ఈ సందర్భంగా, గ్రంథంలో తమ వ్యాసాలు ప్రచురించబడిన 40 మంది రచయితలను సన్మానించారు. ప్రముఖ రచయితలు కే వి ఎల్, దామరాజు సూర్యకుమార్, సిల్వర్ లింగమూర్తి, సాగర్ల సత్తయ్య, పెరుమాళ్ళ ఆనంద్, సరికొండ నరసింహారాజు, డాక్టర్ రామయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రెండు సంవత్సరాల కృషితో, పెద్దిరెడ్డి గణేష్ కన్వీనర్ గా, డాక్టర్ కే. రాందాస్, వేముల వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి, షీలా అవిలేను, గొడితల వెంకటేశ్వర్లు తదితరులు సభ్యులుగా ఈ గ్రంథం సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపాన్ని ప్రతిబింబించింది. భావితరాలకు, పరిశోధకులకు, సాహితీ ప్రియులకు, చరిత్రకారులకు ఈ గ్రంథం ఒక ముఖ్యమైన వనరు అవుతుందని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి వ్యాఖ్యానించారు.



## నలుగురు ట్రాక్టర్ దొంగల అరెస్టు

- సూర్యాపేటలో రైతుల ట్రాక్టర్లపై దొంగతనాలు

**వారధి న్యూస్, తుంగతుర్తి:** సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంలో నలుగురు ట్రాక్టర్ దొంగలను మద్దిరాల మరియు సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కేసు వివరాలు వెల్లడించారు. నిందితులు, సంపంగి మహేశ్, సంపంగి సత్యం, ఓర్సు వెంకన్న, మరియు ఆలకుంట్ల మహేశ్, 2023 అక్టోబర్ లో రైతుల ట్రాక్టర్లను దొంగలించి, తక్కువ ధరకు విక్రయించారు. వారు 18 ట్రాక్టర్ ట్రాలీలను దొంగిలించి, అందులో 11 సూర్యాపేట జిల్లాలో మరియు 7 నల్గొండ జిల్లాలో చోటుచేసుకున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి 19 ట్రాక్టర్ ట్రాలీలు, ఒక బైక్, మరియు ఒక స్వరాజ్ ఇంజన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.డిఎస్పి రవి, తుంగతుర్తి సీఐ శ్రీను, మద్దిరాల ఎస్సై వీరన్న, సిసిఎస్ ఎస్ఐలు శివకుమార్, శ్రీకాంత్, మరియు సిసిఎస్ సిబ్బంది, వెంకన్న, శ్రీనివాస్, గురు స్వామి, మల్లేష్, ఆనంద్, శివ, సతీష్, ప్రభాకర్‌లకు ఎస్పీ అభినందించి రివార్డ్ అందించారు.

7
ఆదివారం,
15.09.2024
వారధి
తెలుగు దిన పత్రిక
www.vaaradhinews.com
Movie Time మూవీ టైమ్

# మంచు గుహల్లో సీతమ్మ బెడ్ రూమ్ సీన్లు ?




మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ్మ కెరీర్ ఇప్పుడు జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ లో వరుసగా అవకాశాలు అందుకుంటుంది. ఇంకా చెప్పాలంటే టాలీవుడ్ ని మించి బాలీవుడ్ లో రెట్టించిన పారితోషికంతో అవకాశాలు ఒడిసి పట్టుకుంటుంది. ఇప్పటికే `పూజా మేరీజాన్` షూటింగ్ పూర్తి చేసింది. అలాగే `హైజవానీ హై తో ఇష్క్ హోనా హై` అనే మరో సినిమా షూటింగ్ లో పాల్గొంటుంది. ఈ సినిమాలతో పాటు కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ నిర్మిస్తున్న చిత్రంలోనే మృణాల్ అవకాశం అందుకుంది. ఇందులో సిద్దాంత్ చతుర్వేది హీరోగా నటిస్తున్నారు. రవి ఉద్యవార్ తెరకెక్కిస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ ఎంటర్ టైనర్. `ఆషీకీ -2` తరహాలో ఉంటుందని ప్రచారం జరుగుతోంది. మ్యూజికల్ లవ్ స్టోరీగా హైలైట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా `తుమ్ హీ హో `అనే టైటిల్ ఖరారు చేసారు. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తయింది. ఇప్పటికే సిద్దాంత్-మృణాల్ మధ్య రొమాంటిక్ సన్నివే శాలు చిత్రీకరించారు. త్వరలో ఉత్తరాఖాండ్ లో మరో షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో ఏకంగా బెడ్ రూమ్ సన్నివేశాలే హైలైట్ చేస్తున్నారుట. ఉత్తరాఖాండ్ మంచు గుహల్లో హీరో-హీరోయిన్ మధ్య కొన్ని బెడ్ రూమ్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారుట. మంచు గుహలో మంచుతో తయారు చేసిన మంచంపైనే ఈ సన్నివేశాలు ఎంతో అందంగా చిత్రీకరణ ప్లాన్ చేస్తున్నారుట. షూటింగ్ సమయంలో మంచు వేగంగా కరగకుండా ప్రత్యేకంగా కొన్ని రకాల రసాయనాల్ని విదేశాల నుంచి దిగుమతి చేసారుట. ఆ లొకేషన్ ని ఎంతో అందంగా అలంకరిం చాలన్నది యూనిట్ ప్లాన్ గా తెలుస్తోంది. ఇవి ఎంతో రియలిస్టిక్ గానూ ఉంటాయని తెలుస్తోంది. ఎలాంటి సన్నివేశాల్లోనైనా మృణాల్ జీవిస్తుంది. ఆమె పూర్తిగా దర్శకుల హీరోయిన్ గా మారిపోతుంది.



## ప్రభుదేవా చేతుల మీదుగా "ఫియర్" ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు Dr. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 60 కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ రోజు "ఫియర్" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను స్టార్ డైరెక్టర్, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆసక్తికరంగా ఉందన్న ఆయన చిత్ర యూనిట్ కు బెస్ట్ విశెస్ అందజేశారు. ఒక చీకటి గదిలో హీరోయిన్ భయపడుతూ చూస్తున్న స్టిల్ తో డిజైన్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో రూపొందిన "ఫియర్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది.



## 'తెలుసు కదా' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ తన అప్ కమింగ్ మూవీ 'తెలుసు కదా' లో కంప్లీట్ న్యూ అండ్ స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో కనిపించనున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్ గా డెబ్యు చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ హైదరాబాద్‌లో పూర్తయింది. నెక్స్ట్ లెన్తీ షెడ్యూల్ కోసం సినిమా యూనిట్ సిద్ధమవుతోంది. ఈ సినిమా పనులు శరవేగంగాజరుగుతున్నాయి, ఇప్పటికే 50% షూటింగ్ పూర్తయింది. అవుట్‌పుట్‌తో టీమ్ హ్యాపీగా ఉంది. నెల రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్షలపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాలోని మొదటి పాటను సిద్దు జొన్నలగడ్డ, రాశీఖన్నాలపై చిత్రీకరించారు. వర్కింగ్ స్టిల్స్ సెట్స్‌లో ప్లజెంట్ ఎట్మాస్ఫియర్ ని ప్రజెంట్ చేస్తున్నాయి.